# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## <u>పత్రిక ప్రకటన</u>

## <u>లైసెన్స్ లేకుండా వాహనములు నడుపుతున్న మైనర్ విద్యార్థులు మరియు యువతకు ట్రాఫిక్ పోలీసుల కౌన్సిలింగ్</u>

ది.**11.04.2017** ఉదయం 11.00 గంటలకు శ్రీ కే. సూర్యచంద్ర రావు, ఎ.సి.పి., ట్రాఫిక్ ట్రైనింగ్ వారు లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న మరియు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తున్న **30** మంది విద్యార్థులు, యువకులకు మరియు తల్లిదండ్రులకు కే.ఎస్.వ్యాస్ ట్రాఫిక్ కంప్లెక్ష్ నందు కౌన్సెల్లింగ్ నిర్వహించినారు.

ఈ కౌన్సిలింగ్ సందర్బాముగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్. డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్, విజయవాడ సిటీ వారి అదేసలనుసరించి **ది.10.04.2017** సాయంత్రం విజయవాడ సిటీలోని వివిధ కళాశాలలు దగ్గర ముఖ్య జంక్షన్లలో విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీసులు వాహనములు నడుపుతున్న మైనర్ విద్యార్థులు మరియు యువకులపై తనికీలు నిర్వహించినారు. ఈ తనిఖిలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనములు నడుపుతూ మరియు ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న విద్యార్థులు మరియు యువకులను పట్టుకున్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమునకు **30** విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరైనారు. ఈ విద్యార్థులు కే.బి.ఎన్. కాలేజి, , చైతన్య కాలేజి, నలంద డిగ్రీ కాలేజి, పి.బి. సిద్దార్థ కాలేజి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలు మరియు ఇతర స్కూల్ లలో చదువుతున్నారు. ప్రమాద నివారణ దిశగా విజయవాడ సిటీలో విద్యార్థులు మరియు యువకులపై తనిఖీలు ఈ నెల 21వ తేది నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు **1525** మంది విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా కలిగించాము అన్నారు. విజయవాడ సిటీలో సగటున రోడ్ ప్రమాదములలో ఒకరు మృతిచెందుతున్నారని, వీరిలో టూవీలర్ రైడర్లు ఎక్కువుగా చనిపోతున్నారని తెలిపారు. ఈ సంవత్సరము గత మూడు నెలలో అనగా మొదటి క్వటర్లో 89 మంది రోడ్ ప్రమాదములలో చనిపోయారని అన్నారు. రోడ్ ప్రమాదముల నివారణ దిశగా 11 హైవే రోడ్ సేఫ్టీ వెహికల్స్ ని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ సిటీకి మంజూరు చేసిందని వీటిని నేషనల్ హైవేస్ 16, 65 మరియు 30పై ఉంచి పెట్రోల్లింగ్ నిర్వహిస్తున్నామన్నారు. మోటార్ వాహనముల చట్టం 1988 ప్రకారం సెక్షన్ 181 ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనము నడిపితే 500 రూపాయలు జరిమానా లేదా 03 నెలల జైలు శిక్ష విధించటం జరుగుతుందని, మైనర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనము ఇస్తే సెక్షన్ 180 క్రింద వాహనం యజమానికి 1000 రూపాయల జరిమానా లేదా 03 నెలల జైలు శిక్ష విధించటం జరుగుతుందని చెప్పారు. తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనం నడపటం నేరం మరియు ప్రమాదమని తల్లితండ్రులకు సూచించారు. లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు విదిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారి సమక్షములో డ్రైవింగ్ చేయకుంటే నేరమన్నారు. లైసెన్స్ సంభందిత ఆర్.టి.ఎ. అధికారుల జరిచేస్తారని, లైసెన్స్ పొందుటకు 18 సంవత్సరములు వయస్సు నిండి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ తెలుసి ఉండాలన్నారు. వరుసగా రూల్స్ అతిక్రమిస్తున్న వారిపై ఆధర్ సెంటర్ మరియు ట్రాఫిక్ డేటా ఆధారముగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి వాహనదారుడు తప్పకుండ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ కలిగి ఉండి, విదిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందుటకు అర్హతలు మరియు ఆన్లైన్ అప్లైచేయు విదానము వివరించారు. లైసెన్స్ సంభందిత ఆర్.టి.ఎ. అధికారుల జరిచేస్తారని, లైసెన్స్ పొందుటకు 18 సంవత్సరములు వయస్సు నిండి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ తెలుసి ఉండాలన్నారు.

విజయవాడ సిటీలో ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిమ్బాబడతాయని తెలిపారు, వాహన తనికి సమయములో, పోలీసులు వాహనములు ఆపినప్పుడు వాహనములు ఆపకుండా అధిక వేగముతో వాహనము నడిపి తప్పించుకొనే ప్రయత్నములో ప్రమాదములో గురవుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకు హాని జరుగుతుందని, పోలీసులు వాహన తనిఖి సమయములో ప్రజలు సహకరించాలని కోరినారు.

@@@